తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
16, జూన్, 2026



# వాన జాడలేదు..!



- మేఘాలు కమ్ముకుంటున్నాయే తప్ప.. వరుణుడు మాత్రం కరుణించటం లేదు.
- సాధారణ వర్షపాతం నమోదు..కాకపోవడంతో ఖరీఫ్ పనులకు అడ్డుగా మారింది
- వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు

**కోహీర్, జూన్15 (జనంసాక్షి):**
తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. అయినా కొన్ని గ్రామంలో మాత్రం ఇంకా వర్షాలు కురవటం లేదు. ఇప్పటికే విత్తనాలు విత్తిన రైతుల వాన కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. మేఘాలు, కమ్ము కుంటున్నాయే తప్ప.. వరుణుడు మాత్రం కరుణించటం లేదు.

కోహీర్ మండల నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవ డంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ, చాలా మంది రైతులు ఇప్పటికే భూములను దున్ని విత్తనాలు సిద్ధం చేసుకొని వాన కోసం ఎదురుచూస్తున్నారు. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న తదితర పంటల సాగు వర్షాలపైనే ఆధారపడటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ అన్ని ప్రాంతాలకు పూర్తిగా విస్తరించకపోవడం, వర్షపాతం అసమానంగా ఉండటం వల్ల సాగు పనులు మందగించాయి.

వ్యవసాయ అధికారులు రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని సూచిస్తున్నారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాతే విత్తనాలు వేయాలని, కనీసం 50 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాత సాగు ప్రారంభించడం మంచిదని సూచించారు.

"వానలు కురిస్తేనే పంటలు వేయగలం. ఇప్పటికే వ్యవసాయ పనుల కోసం అప్పులు చేసి సిద్ధంగా ఉన్నాం. మరికొన్ని రోజులు వర్షాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రానున్న రోజుల్లో మంచి వర్షాలు కురిసి సాగు పనులు ఊపందుకోవాలని కోహీర్ మండలా నియోజకవర్గం, సజ్జాపూర్, ఖానాపురం, కొత్తూరు, బడెంపేట, బిల్లాల్పూర్, నాగిరెడ్డి పల్లె, పైడిగుమ్మల్ , రైతులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 15 (జనంసాక్షి):** ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి చట్టపరంగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రజల నుండి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్రంగా విచారణ జరిపారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూ వివాదాలు, మోసాలు, వేధింపులు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి ఫిర్యా దును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులకు న్యాయం జరిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలని, ప్రతి వినతి దారునికి ఫిర్యాదు పురోగతిపై సమాచారం అందిం చాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా పోలీ సు వ్యవస్థపై విశ్వాసం మరింత పెంపొందించా లన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజ లకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన వ్యవస్థను అమలు చేయడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కా రం కోసం నిర్భయంగా పోలీసులను సంప్ర దించాలని ఆయన సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 15 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 82 దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యలు పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తులు అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిలిపివేతపై ప్రజావాణిలో ఫిర్యాదు



**పాపన్నపేట, జూన్ 15 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ఆగిపోవడంతో ఓ మహిళా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేసింది. కుర్తివాడ గ్రామానికి చెందిన ఆర్.సంధ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్, కాంట్రాక్టర్ ఇంటి నిర్మాణ పనులు జరగకుండా చేస్తున్నారని ఆమె ఆరోపించింది. విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

# దోస్త్ రిజిస్ట్రేషన్ల గడువు 22 వరకు పెంపు



**మద్దూరు జూన్ 15 (జనంసాక్షి):** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల గడువును ఈ నెల 22 వరకు పెట్టినట్టు మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఇటీవల ఇంట ర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులై డిగ్రీ చేయాలనుకుం టున్నా విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి తేదీని పొడిగించినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

# వైభవంగా

# అయ్యప్ప స్వామి రథోత్సవ వేడుకలు

**- ప్రత్యేక పూజలు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 15 (జనంసాక్షి):** అయ్యప్పస్వామి దేవా లయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మహాగణపతి పూజ వైభవంగా జరిగింది. పుణ్యాహవాచనం, అఖండ దీపస్థాపన శివానందల హరి పారాయణం నిర్వహించారు. సాయంత్రం మహాలింగార్చన, ప్రదోష పూజ చేపట్టారు. రెండవరోజు భక్తిశ్రద్ధలతో హోమం, ధ్వజారోహణం నిర్వహించగా, వేదపండితులు సామవేద పారాయణం పఠించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆలయంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సేవకుడు వైద్య రాజు, బాధ్యులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రాగి అశోక్, అష్టకాల విద్యామనోహర్ శర్మ, ఆలయ పూజారి అశోక్, బాధ్యులు వీర్ కుమార్, రాగి చక్రపాణి, కొండ శ్రీనివాస్, గంగ లక్ష్మీపతి, రమేశ్, శ్రీకాంత్ రెడ్డి, యచం చిన్న రాజు, వెంకట్ నారాయణ, ప్రభు గౌడ్, పార్థివనాథ్ పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా అటవీలోకి ప్రవేశించొద్దు

**- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు**
**- వన్య ప్రాణులను వేటాడితే శిక్షార్హులు**
**- అటవీ సెక్షన్ అధికారి మల్లేశం**



**కొల్చారం, జూన్ 15,(జనంసాక్షి):** భవిష్యత్ తరాల కోసం అడవులను పరిరక్షించడం మనందరి భాధ్యత అని కొల్చారం అటవీ సెక్షన్ అధికారి మల్లేశం స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోనీ చిన్నా ఘన్ పూర్ గ్రామంలో అడవుల సంరక్షణపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి మాట్లాడుతూ అడవులు మన పర్యావరణానికి, ఆర్థిక వ్యవస్థకు ఎంతో అవసరం, కాబట్టి వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం అని తెలిపారు. అటవీ సంరక్షణలో భాగంగా, అడవులను నరికివేయకుండా, చెట్లను నాటడం, అడవులను రక్షించడం, అటవీ ఉత్పత్తులను సరిగా ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. అటవీ సంరక్షిస్తే అడవులు గాలిని శుద్ధి చేస్తాయి, వర్షపాతాన్ని పెంపొందిస్తాయి, మట్టి కోతను నివారిస్తాయి, వన్యప్రాణులకు ఆవాసాలను అందిస్తాయన్నారు. అడవులు కలప, ఔషధాలు, ఆహారం వంటి ఎన్నో ఉత్పత్తులను అందిస్తాయన్నారు తద్వారా ప్రజలకు ఉపాధి కల్పిస్తాయన్నారు. అడవులు స్వచ్ఛమైన గాలి,నీరు,ఆహారాన్ని అందిస్తాయి, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. అటవీ భూమిని ఇతర అవసరాలకు ఉపయోగించకుండా చూడాలన్నారు. కొత్త చెట్లను నాటడం, పాత అడవులను పునరుద్ధరించడంతో కలప, ఇతర అటవీ ఉత్పత్తులను అవసరానికి మించి వాడకుండా ఉండాలన్నారు. అటవీ సంరక్షణకు సంబంధించిన చట్టాలను గౌరవించి వాటిని పాటించాలన్నారు. అటవీ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, బోరు భావులు తవ్వడం, అనుమతి లేకుండా అటవీలోకి ప్రవేశించి చెట్లను కొమ్మలు నరకటం వన్య ప్రాణులను వేటాడం వంటివి చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అవగాహనాలో బిట్ ఆఫీసర్లు గబ్బర్‌సింగ్, ధనలక్ష్మి తదితర రైతులు ప్రజలు ఉన్నారు.

# వడ్డెర సంఘం మండల నూతన అధ్యక్షుడిగా కొమ్మరాజుల సురేష్

**- మండల యూత్ అధ్యక్షుడిగా దండ్ల రాము**



**బెజ్జంకి, జూన్15, (జనంసాక్షి):** మండల వడ్డెర సంఘం నాయకులు సోమవారం తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లును మేడ్చల్‌జిల్లా వడ్డెర సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మండలంలోని వడ్డెరుల స్థితిగతులు, సమస్యలు, సంఘ అభివృద్ధి కోసం దీర్ఘంగా చర్చించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు అయిలమల్లు బెజ్జంకి మండలం వడ్డెర సంఘం అధ్యక్షునిగా కొమ్మరాజుల సురేష్ ను,మండల వడ్డెర సంఘం యూత్ అధ్యక్షుడిగా దండ్ల రామును నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా, మండల కమిటీలను కూడా నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా సూర ప్రేమ్ నందు, మండల ఉపాధ్యక్షులుగా పల్లపు సంపత్,కొమ్మరాజుల తిరుపతి (బేగంపేట్), యూత్ ఉపాధ్యక్షుడిగా సంపంగి విద్యాసాగర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శులుగా కుంచం రాజు,సూరరాజు,మండల యూత్ కోశాధికారులుగా గండికోట నవీన్,గండికోట దేవేందర్,మండల యూత్ ప్రధాన సలహాదారులుగా దండ్ల రవీందర్, పల్లపు ఉపేందర్,గుగ్గిళ్ల సంపత్,దండ్ల లక్ష్మణ్, సాయి, సురేష్‌లను నియమించారు.అనంతరం కొమ్మరాజుల సురేష్, దండ్ల రాము మాట్లాడుతూ మండల వడ్డెర సంఘం అభివృద్ధి కోసం,ఐక్యత కోసం,హక్కుల కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 23,24న గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**- హాజరుకానున్న హిమాలయ గురువులు**





**శివ్వంపేట, జూన్15 (జనంసాక్షి):** అనతి కాలంలోనే భక్తులతో విశేష పూజలు అందుకుంటూ, భక్తుల యొక్క కొంగు బంగారంగా వీరాజిల్లుతూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోవెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురుపీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన శ్రీ గురుపీఠంలో శ్రీదత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ఠ జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా, ఈ నెల 23న మంగళవారం, 24న బుధవారం రోజులల్లో శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా,వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండితులు, శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీ గురుఫీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

23 మంగళవారం నవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, నవగ్రహ మఖము, వాస్తు మండల ప్రతిష్ట, ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన. ఇదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ, వాస్తు, మండల దత్తాత్రేయ సాయి బాబా మూలమంత్ర హోమము, సర్వతో భద్ర మండల హోమాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

అదేవిధంగా ఈ నెల 24 బుధవారం దశమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా, గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహా అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరకమలములతో మహా పూర్ణాహుతి, విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, ఆ తదుపరి భక్తులకు అన్నదానం, అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ 'పాదపూజ, భక్తులకు గురు సందేశం, పరమ గురువుల ఆశీస్సులు అందజేయబడతాయని శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగాని శివకుమార్ గౌడ్, అర్చకులు శాస్త్రుల శ్రీహర్షశర్మ, నటరాజ శర్మ లతోపాటు శ్రీ గురుఫీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగొని రమాదేవి, జిన్నారం పెద్దగొని సూర్యకుమార్ గౌడ్, ఎల్లమ్మగూడెం రమణ గౌడ్, జీ. శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, మారేళ్ళ మోహన్ రావు, ఇతర ట్రస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాఠశాల విద్యనే బలోపేతం అయినది




**శివ్వంపేట, జూన్15 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల విద్యనే ఉన్నతమైనదని, బలోపేతం అయినదని మండల పరిధిలోని పాంబండ జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు పేర్కొన్నారు. సోమవారం శివ్వంపేట మండలం పాంబండ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభమైన రోజున పాఠ్య పుస్తకాలు ఇవ్వడం పాఠ్యాంశాలు ప్రారంభించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సదన్ కుమార్ శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, వామనశర్మ, జగదీశ్వర్, చెన్నా నాయక్, శ్రీవాణిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**రాజాపూర్, జూన్15 (జనంసాక్షి):** మండల కేంద్రంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు ఇబ్రహీం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**కొల్చారం, జూన్ 15, (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి చెందిన రైతు కురుమ పోచయ్య (49) సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలంలో కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. ఉదయం తుకానికి నీళ్లు పెట్టడానికి పొలం వద్దకు వెళ్లగా తుకం మడి పక్కన ఉన్న సర్వీస్ వైరు తగలడంతో షాక్ కు గురై మరణించాడు. పోచయ్య మరణంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి భార్య కుర్మ బుజ్జమ్మ తెలిపిన ప్రకారం ఉదయం 7:00 గంటల సమయంలో నా భర్త మా గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి నీళ్లు పారపెట్టి వస్తానని నాతోచెప్పి వెళ్లినాడు తర్వాత ఉద యం అందాజా ఎనిమిది గంటలకు మా పక్కనే భూమి ఉన్న వ్యక్తి కురుమ వినోద్ ఫోన్ చేసి నీ భర్త మీ భూమిలోని బోర్ స్టాటర్ వద్ద స్టార్టర్ డబ్బాను ఓపెన్ చేసి బోర్ స్టార్ట్ చేసే సమయంలో స్టార్టర్ డబ్బాలోని వైరు ప్రమాదవశాత్తు ఎడమచేయి అరచేయిపై తగి లి అక్కడికక్కడే మరణించినాడని తెలిపాడు. వెంటనే మా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా కరెంట్ షాక్ తగిలి కాలిన గాయాలు అయ్యి చనిపోయి పడి ఉన్నాడు. నా భర్త భూమిలో ఉన్న బోర్‌స్టార్టర్ వద్ద బోరుస్టార్ట్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలినందు వలన మరణించినాడు.విషయం తెలుసుకున్న ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# శేర్నపల్లి, సింగారం 11.కే.వి. ఫీడర్లు మరమ్మత్తు కారణంగా విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, జూన్ 15 (జనంసాక్షి):**

నారాయణపేట మండలం సింగారం ఉపవిద్యుత్ కేంద్రం పరిధిలో 11.కే.వి. శేర్నపల్లి, సింగారం ఫీడర్ల మరమ్మతు పనుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శేర్నపల్లి ఫీడర్ కు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి తెలిపారు.

అలాగే 11.కే.వి. సింగారం ఫీడర్ మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున రైతులు, గృహ వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

# విద్యార్థులకు వినూత్న స్వాగతం



**హత్నూర, జూన్ 15 (జనంసాక్షి):** వేసవి సెలవులు ముగిసిన దృష్ట్యా విద్యాలయాలు తిరిగి ప్రారంభం కావడంతో ఓ ప్రభుత్వ బడికి వెళ్తున్న విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు వినూత్న రీతిలో స్వాగతం పలికారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సోమవారం బడికి చేరుకున్న క్రమంలో ప్రతి విద్యార్థికి పువ్వు, మిఠాయి అందించి ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచి ప్రమీల మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఆమె చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన,అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత సర్కారు బడుల్లో విద్యాబోధన జరుగుతుందని వారన్నారు.పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని వారు కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యాయులు లోక్‌నాథ్, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,విద్యా వాలంటీర్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి : ఎస్సై వెంకటేష్



**ఖిల్లా ఘనపురం, జూన్15, (జనంసాక్షి):** ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్న వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహన దారుల సమావేశం ఎస్సై వెంకటేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్‌ల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించడంతో పాటు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# కంబాలాపూర్ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్

**- విజయకుమార్ రెడ్డి**



**శ్రీరంగాపూర్, జూన్ 15 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో యుపిఎస్ పాఠశాల యందు పాఠశాల పునర్ ప్రారంభం రోజున విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ విజయకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి శివశంకర్ యాదవ్, సురేష్ బాబు, వరలక్ష్మి, మాధవి, మాధవి లత, మల్లేష్ గంగాధర్ వార్డు మెంబర్ శ్రీను మనోజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**మల్దకల్, జూన్ 15 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో సోమవారం వ్యవసాయ పొలం పక్కన ఉన్న బావిలో పడి కురువరామకృష్ణ (47)అనే వ్యక్తి మృతి చెందాడు. ఈత రాక పోవడంతో నీళ్ల కోసం డ్రిప్పు పైపులతో బావిలోకి దిగుతుండగా ప్రమాదవశాత్తును తెగడంతో బావిలోపడి చనిపోయాడు. మృతునికి భార్య జ్యోతి మ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్దకల్ పోలీసులు తెలిపారు.

# జడ్చర్లలో ట్రాఫిక్ కష్టాలు.. తీరని ప్రయాణికుల ఇబ్బందులు



**జడ్చర్ల, జూన్ 15 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ప్రధానంగా అంబేద్కర్ చౌరస్తా, నేతాజీ చౌరస్తా ప్రాంతాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి 167పై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో, రోడ్డు దాటడం కూడా కష్టతరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు నత్తనడకన సాగుతుండటం, దానికి తోడు అక్కడ ఉన్న డ్రైనేజీ సమస్యలు వాహనదారులకు శాపంగా మారాయి. నిత్యం హాస్పిటల్స్, ఆఫీసులకు వెళ్లే సామాన్య ప్రజలు, ఉద్యోగులు ట్రాఫిక్ జామ్ వల్ల తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. సమస్యపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేరని స్థానికులు విమర్శిస్తున్నారు. నగరంపై ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరుతున్నారు. ముఖ్యంగా 100 పడకల ఆసుపత్రి ప్రాంతం నుండి కావేరమ్మపేట వైపు వెళ్లే మార్గాన్ని అభివృద్ధి చేస్తే, ట్రాఫిక్ రద్దీ కొంతమేర తగ్గే అవకాశం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బైపాస్ రోడ్డు లేదా ప్రత్యామ్నాయ రహదారుల పనులను వేగవంతం చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శక్తిపీఠానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**- యజ్ఞంలో పాల్గొన్న భక్తులు**
**- క్యూలైన్ గుండా భక్తులకు అమ్మ దర్శనాలు**



**శివ్వంపేట, జూన్ 15 (జనంసాక్షి):** జిల్లాలోని శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం భారతవాని నలుమూలల నుండే కాకుండా ముఖ్యంగా ఉబయ తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి అమ్మవారి యొక్కవిశిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం నాడు సోమావతి అమావాస్య విశేషంగా కలిసి రావడంతో భగలాముఖి అమ్మవారిని వివిధ రకాల రంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరూ భక్తులు వారి మొక్కుల ప్రకారం అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. అలాగే యాగశాలలో వేదపండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బా స్వరూప రమేష్ గుప్తాలతో పాటు పలువురు భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ ఆలయ అర్చకులు రక్షిత్ శర్మ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి యాగశాలలో మహామూల మంత్రయాగం, మహాపూజ, అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేషపూజలతో ముగించారు. వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు వేసవి దృష్ట్యా షామియానాలు ఏర్పాటుచేసి,శుద్ధమైన చల్లని త్రాగునీరు అందించారు. వచ్చిన భక్తులకు పబ్బా రామమ్మ అంజయ్య గుప్త స్మారకార్థం వారి కుటుంబ సభ్యులుపబ్బ స్వరూప రమేష్ గుప్తలు అలాగే వారి కుమారులు పబ్బ స్వాతి మహేష్ గుప్త కుటుంబసభ్యులు పర్యవేక్షణలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టసభ్యులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, వెంకటరమణ శర్మ, జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, పబ్బా మహేష్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మల్లేష్, బాసంపల్లి పోచగౌడ్, లక్ష్మినర్సయ్య, అశోక్, లక్ష్మినారాయణ, సింహం, నగేష్, పీఎంజి యువసేన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వి.శేఖర్‌కు ఆత్మీయ సన్మానం





**నాగర్‌కర్నూల్, జూన్ 15 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధన ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో విభాగ అధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ వి.శేఖర్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలో గాంధీ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఆర్థోపెడిక్ విభాగంలో డాక్టర్ వి.శేఖర్ గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో ఆర్థోపెడిక్ విభాగంలో విశిష్ట సేవలందించి, సాధారణ, క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విశేషంగా సేవలను పెంచారు. గతంలో తక్కువ మోతాదులో చేసే శస్త్రచికిత్సలు నేడు కార్పొరేట్ స్థాయి విధంగా 60పైన క్లిష్టమైన శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నారు. ఓపి విభాగంలో వందలాది మంది ప్రతిరోజూ సేవలు పొందుతున్నారు. ఆర్థోపెడిక్ వైద్యుల సంయుక్త కార్యాచరణతో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించుటలో తనదైన శైలిలో పాత్ర వహించారు. ఈ జిల్లా నుండి క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు గాంధీ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి విజయ సేవలు అందిస్తానని ఆయన అన్నారు. ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు డాక్టర్ ఉమాపతి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ ఏ.మహేష్, డాక్టర్ షఫీ, డాక్టర్ గౌతమి, ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్, నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్స్ మంజుల, పద్మ,ఇతర వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఆంజనేయులు, ఆరోగ్య సిబ్బంది, సానిటరీ సిబ్బంది, పూలమాలలు, మెమొంటోళ్లు, శాలువాలతో ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధికారి ఎం ఆనంద్, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, నర్సింగ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకి దేవి, ఆరోగ్య సిబ్బంది సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటు హక్కు పరిశీలన కార్యక్రమంపై అవగాహన



**మఖ్తల్, జూన్15 (జనంసాక్షి):** మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, సర్ ఓటు హక్కు పరిశీలన ప్రక్రియపై 16వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆలుకూరి పావని, కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి చేపట్టబోతున్న సర్ ఓటు హక్కు పరిశీలన కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని, ఇందులో భాగంగా తమ ఇళ్ల వద్దకు వచ్చిన అధికారులకు ఓటు హక్కుతో పాటు సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకొని వారికి చూయించి ఓటు హక్కు కోల్పోకుండా ఉండేలా చూసుకోవాలని 16 వార్డ్ కౌన్సిలర్ అల్కురి పావని, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా సర్ ప్రక్రియ ద్వారా చాలా రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లను తొలగించిందని అందుకే ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా అధికారులు అడిగిన అన్ని పత్రాలను చూయించి ఒక ఓటు కూడా కోల్పోకుండా ఉండేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దురుద్దేశ పూర్వకంగా ఎవరైనా తొలగించడానికి ప్రయత్నించిన వాటిని అడ్డుకొని న్యాయ పద్ధతిలో ఓటుహక్కును నిలుపుకునేందుకు ప్రతిఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని సూచించారు. సర్ ప్రక్రియపై అందరూ అవగాహన పెంచుకొని, ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులకు అన్ని విధాలుగా సహకరించి, వారు అడిగిన అన్ని పత్రాలను చూయించి, రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం ,స్థానిక నాయకులు మహమ్మద్ రంజాన్, మహమ్మద్, సలీం, రాజశేఖర్, బస్సలింగం, వీరన్న తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో చిరు వ్యాపారుల వల్ల ట్రాఫిక్ సమస్య

**- వాహనాల రాకపోకలకు అంతరాయం**



**నాగర్‌కర్నూల్, జూన్ 15 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని చిరువ్యాపార బండ్లను కూరగాయల మార్కెట్ లోపల ఉన్న ఖాళీ స్థలంలోకి మార్చాలని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపైనే పెట్టడంతో కూరగాయల కొనుగోలుకు వచ్చే ప్రజల వాహనాలకు పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపార రోడ్డు పైన పెట్టకుండా మార్కెట్ లోపల ఉండాలని కోరుకుంటున్నారు. వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడంతో తరచూ ట్రాఫిక్ జామ్, కూరగాయల వ్యాపారులను మార్కెట్ యార్డ్‌లో ఉన్న కాలి స్థలంలోకి తరలించాలని వాహనదారుల డిమాండ్ చేస్తున్నారు. సమస్యపై ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరారు.

# కల్వకుర్తిలో గంజాయి సేవిస్తున్న వ్యక్తిపైకేసు నమోదు : ఎస్సై కురుమూర్తి



**కల్వకుర్తిరూరల్, జూన్15, (జనంసాక్షి):** నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి థియేటర్ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న వెల్దండ మండలంకొట్ర గ్రామానికి చెందిన బి జగన్ అనే యువకుడినిఅదుపులోకి తీసుకొని అతనిపైకేసు నమోదుచేసి, సత్ప్రవర్తన కొరకు అతనిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది అని ఎస్సై కురుమూర్తి తెలిపారు. అనంతరం మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ముద్దాయిని డి అడిక్షన్ సెంటర్లో చేర్పించడం జరిగిందని ఎస్సైకురుమూర్తి తెలిపారు.

# అసంపూర్తి గృహ నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సహాయం



**వెల్దండ జూన్ 15 (జనంసాక్షి) :** వెల్దండ మండలం, అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతోఅవసరమైన స్టీల్, సిమెంట్‌ను అందజేశారు. రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సల్వాది రాణిమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణానికి సరిపడా స్టీల్ మరియు సిమెంట్ అందజేయబడింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందించారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ, గృహ నిర్మాణం పూర్తయ్యేలా సహకరించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్ గౌడ్ .బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో కూలీ మృతి



**రేవల్లి, జూన్ 15 (జనంసాక్షి):** విద్యుత్ షాకుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన రేవల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కాళ్ళ లక్ష్మయ్య తండ్రి శ్రీరాములు, ఇతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. లక్ష్మయ్య అదే గ్రామంలో విద్యుత్ పనులు చేస్తూ జీవిస్తుండేవాడు. అదే గ్రామానికి చెందిన ఉల్లెందుల తిరుపతయ్య అనే రైతు పొలంలో ఎల్‌టీ లైన్ కనెక్షన్ ఇవ్వడం కోసం సోమవారం తెల్లవారుజామున సుమారు 07:30 గంటల సమయంలో తిరుపతయ్య పొలంలో ఎల్‌టీ లైన్ పని చేయడానికి లక్ష్మయ్య, శీను అనే మరో వ్యక్తి కలిసి వెళ్లారు. అక్కడ ఎల్ టీ లైన్ వైరు తెగిపడి ఉండటానికి గమనించిన లక్ష్మయ్య ఎల్‌టీ లైన్ వైర్ పక్కకు వేసే క్రమంలో అదే సమీపంలో ఉన్న 11 కేవీ హైటెన్షన్ వైర్లకు తగలడంతో లక్ష్మయ్య తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. లక్ష్మయ్య భార్య శివమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

# కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా విద్యుత్ లైన్

**- ఐదు నెలలుగా సమస్య పరిష్కారం కాక ప్రజల్లో ఆందోళన**

**- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ టప్ప కృష్ణ డిమాండ్**





**మక్తల్, జూన్ 15 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు రజకవాడలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని రెండో వార్డు కౌన్సిలర్ టప్ప కృష్ణ ఆరోపించారు. కిష్టప్ప ఇంటి పక్కన ఉన్న విద్యుత్ లైన్‌ను తొలగించి కేబుల్ ఏర్పాటు చేయాలని గత ఐదు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు.

ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏఈ, లైన్‌మెన్‌లకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు కాంట్రాక్టర్‌పై, కాంట్రాక్టర్ అధికారులపై బాధ్యత నెట్టివేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన సమస్యను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

ప్రజల పన్నుల డబ్బులతో భారీ జీతాలు తీసుకుంటున్న అధికారులు మెటీరియల్ కాంట్రాక్టర్ వద్ద ఉంది, అతను చేస్తేనే పని జరుగుతుంది అని చెప్పడం దారుణమని టప్ప కృష్ణ అన్నారు. విద్యుత్ శాఖలో లక్షల రూపాయల బడ్జెట్ వస్తున్నప్పటికీ మెటీరియల్ దుర్వినియోగం, అవినీతి జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మూడు ఫేజ్‌ల విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సి ఉండగా కొన్ని ప్రాంతాల్లో సింగిల్ ఫేజ్ లైన్ మాత్రమే ఏర్పాటు చేసి మిగిలిన మెటీరియల్‌ను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని అన్నారు. దీనిపై కూడా ప్రత్యేక విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. రేపు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత అధికారులు వహిస్తారా? కాంట్రాక్టర్ వహిస్తాడా? అని ప్రశ్నించిన స్థానిక కౌన్సిలర్ టప్ప కృష్ణ, ప్రమాదాలు జరగక ముందే ప్రమాదకర విద్యుత్ కండక్టర్ లైన్‌ను తొలగించి కేబుల్ లైన్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా దివ్యాంగుల ఆత్మీయ జిల్లాస్థాయి సమ్మేళనం

**- దివ్యాంగుల న్యాయమైన కోరికలను పరిష్కరిస్తాం**





**నాగర్ కర్నూల్, జూన్ 15 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం మరియు అనుబంధం వికలాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా వికలాంగుల నుంచి అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, మోటర్ వెహికల్, సదరం ధృవ పత్రాల సమస్యలు, ఉపాధి కోసం వికలాంగులు వినతి పత్రాలు చైర్మన్ ముత్తినేని వీరయ్య కు అందించారు. ఈ కార్యక్రమశీలో దివ్యాంగులతో ముఖాముఖి సమావేశం, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి సమీక్ష నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గత 60 రోజుల్లో 29 జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించిన అనుభవంతో, తెలంగాణలోని ప్రతి దివ్యాంగుడి చెంతకు చేరుకుని వారి సాధికారత కోసం మా ప్రయాణం నిరంతరం కొనసాగుతోంది అన్నారు. జిల్లాలోని వికలాంగులు 650 పాల్గొన్నారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లా వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు నరాందాస్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మొల్గర పరుష రాములు, బంగారి పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బిజినపల్లి మండల, అధ్యక్షులు వెంకటస్వామి, తెల్కపల్లి మండల అధ్యక్షులు గంటా తిరుపతిరెడ్డి, తాడూరు మండల అధ్యక్షులు కొప్పులూరి సైదులు, తిమ్మాజిపేట్ మండల అధ్యక్షులు వి. శంకర్, నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు మంతటి శేఖర్, అన్ని మండలాల అధ్యక్షులు, అన్ని గ్రామాల దివ్యాంగుల సోదరులు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడికి వేళాయె.. పాత భవనాలు కూల్చరాయే

- పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని ఉన్నతాధికారులు
- భయంతో విద్యార్థులు, తల్లితండ్రులు



**రేవల్లి, జూన్15 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా, రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి, పాఠశాల నిర్వహణ చేపట్టినప్పటికీ ఆ భవనం ముందు గల ఒక తరగతి గది అత్యంత దయనీయ స్థితిలో ఉంది. నిర్మించి చాలా ఏళ్లు కావడంతో పైకప్పు స్లాబు పెచ్చులూడి కిందపడుతోంది. గోడలకు పెద్దపెద్ద పగుళ్లు వచ్చాయి. కిటికీలు, తలుపులు విరిగిపోయాయి. దీంతో ఆ గదిలో పాఠాలు చెప్పేందుకు ఉపాధ్యాయులు, కూర్చునేందుకు విద్యార్థులు జంకుతున్నారు. చిన్నపాటి వర్షానికే పైకప్పు నుండి నీరు కారుతోంది. ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.

**విద్యార్థుల ప్రాణాలకు ముప్పు...**

నూతన పాఠశాల భవనం ముందు ఇలా శిథిలావస్థకు చేరిన ఒక తరగతి గది ఉండడంవల్ల విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ఇకనైనా దీనిపై సంబంధిత ఎంఈఓ, డీఈఓ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కూలి చాలక చోరీలు :

# జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న యువకుల అరెస్ట్!





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15(జనంసాక్షి):** కూలి డబ్బులు రోజువారీ ఖర్చులకు చాలడం లేదనే నెపంతో దొంగతనాలకు పాల్పడుతున్న యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. లగ్జరీ జీవితం, జల్సాలు, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ యువకులు నేరాల బాట పట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు కొద్దిరోజులుగా స్థానిక పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు.నిందితుల నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

గద్వాల పట్టణ కేంద్రానికి సమీపానగల గ్రామం నుండి ఉపాధ్యాయులు ఇద్దరు అందులో మెహబూబ్ వెల్డింగ్ పనిచేస్తూ రామ్‌చరణ్ మేస్త్రి పని చేస్తూ ఇద్దరూ బడి స్నేహితులు. ఇద్దరు తాము పని చేసిన తమ అవసరాలకు సరిపడా కూలి రావడంలేదని పని చేస్తున్న ఏరియాలో చిన్నచిన్న దొంగతనాలు చేస్తూ ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు బీంనగర్ ఏరియాలో రెండు రోజులుగా తాళం వేసి ఉన్న ఇంటిని గమనిస్తూ వారి పనులను చేసుకుంటూ ఎవరూ లేరని ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత తామెంట ఉన్న మోటార్ సైకిల్ ను తాళం వేసి ఉన్నాయి ఇంటి వెనకాల బైకులు ఆపి వారి వెంట తెచ్చుకున్న ఇనుపరాడుతో తాళంబుర్రను పగలగొట్టి ఇంట్లో ఉన్న 9 తులాల బంగారు,60 తులాల వెండి, 7 నగదును దొంగతనం చేసుకుని వెళ్లిన వీరు తమ పెద్దలకు తెలుస్తుంది అనే అనుమానంతో తమవద్ద ఉంచుకున్నారు. సుమారు వీటివిలువ 15లక్షల రూపాయలు. ఈ కేసును పోలీసులు ఛాలెంజింగ్‌గా తీసుకొని నాలుగు రోజుల్లో దొంగతనం కేసులు చేదించి ఇద్దరు నిన్నుస్తుల అరెస్టుచేసి నిందితులను తులాల బంగారు 60 తులాల వెండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులు చేదించడంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఇతర సాంకేతిక, నైపుణ్యం ఆధారంగా సెనుగొనిపల్లికి వెళ్ళు శివారులోని రోడ్డులో వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి ఆ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదనలో అదనపు ఎస్పి కే.శంకర్, సిఐటి.శ్రీను, గద్వాల డిఎస్పి మొగిలయ్య, పట్టణ ఎస్సై కళ్యాణ్, గద్వాల టౌన్ చంద్రయ్య, కిరణ్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజావాణికి 20 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 15 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్, కళాశాలలు ప్రారంభం అయినందున వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఆహార నాణ్యతపై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సర్ స్టార్ట్ అవుతున్నది న్యూ రోల్ నమోదు తయారు చేయాలన్నారు. బిఎల్‌ఓలకు సంబంధించిన శిక్షణ ఇవ్వాలన్నారు. వీఐపీ లిస్టు తయారు చేయాలని, హౌసింగ్ రివ్యూ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మండలంలో

# వ్యవసాయ ఇన్‌పుట్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**లింగాల, జూన్ 15 (జనంసాక్షి) :** లింగాల మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ అధికారి సమక్షంలో వ్యవసాయ ఇన్‌పుట్ విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నాణ్యత, నిల్వ విధానాలు, విక్రయ ప్రక్రియలను పరిశీలించారు. డీలర్లు నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, విక్రయ బిల్లులు, లావాదేవీల రికార్డులు, లైసెన్సుల చెల్లుబాటును అధికారులు సవివరంగా తనిఖీ చేశారు. విత్తనాల చట్టం-1966, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు-1985, పురుగుమందుల చట్టం-1968 నిబంధనలను కచ్చితంగా పాటించాలని డీలర్లకు సూచించారు. ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వడం, స్టాక్ వివరాలను ప్రతిరోజూ నవీకరించడం, చెల్లుబాటు అయ్యే లైసెన్సులను ప్రదర్శించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లను మాత్రమే విక్రయించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నకిలీ, నాసిరకం లేదా అనధికారిక విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు జరిపినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చర్యలు కొనసాగిస్తామని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

# దేశవ్యాప్తంగా కూలీలకు

# సమగ్ర కూలి చట్టం చెయ్యాలి : జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు



**వీపనగండ్ల, జూన్ 16 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నరసింహ భవనంలో వి.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, కోశాధికారి ముత్యాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి 12 సంవత్సరాలు పూర్తవుతున్న వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సమగ్ర కూలీ చట్టం తీసుకురావడం లేదు అని విమర్శించారు.దేశవ్యాప్తంగా నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా దేశవ్యాప్తంగా కూలీ ఉపాధి హామీలో రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు, పని దినాలు పెంచాలి, చౌక ధర దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.గ్రామం, పట్టణ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఈ సమస్యల పరిష్కారం కోసం మహబూబ్ నగర్ లో జూన్ 20, 21, 22 తేదీలలో నిర్వహించే మహాసభకు ఉపాధి హామీ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో కూలీలతో ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు.ఈనెల 20 తేదీన నిర్వహించేబహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరవుతున్నారని అన్నారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా వి.కృష్ణయ్య మండల కార్యదర్శి మహబూబ్ పాషా, మండల కమిటీ సభ్యులు 14 మంది సభ్యులను నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో నిరంజన్,నక్క ఆంజనేయులు, వెంకటమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**మల్దకల్, జూన్ 15 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామ సమీపంలోని సోమవారం ఐజ నుండి గద్వాలకు కారులో వెళుతుండగా అమరవాయి స్టేజ్ స్పీడ్ బ్రేకర్ వద్దా సడన్గా కారు ఆగిపోవడంతో వెనుక నుంచి గద్వాల్ వెళుతున్న ఆర్టీసీ బస్సు కారును ఢీ కొట్టింది.కారులో ఉన్న రజాక్ అసిఫా దంపతులు ఇద్దరికి స్వల్ప గాయాలతో బయటపడారు.వీరిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తంతరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌ను పోలీసులు అదుపు లో తీసుకొని బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రజాక్ కుటుంబం డ్రైవర్ను చితికబాదారు.





## 2వ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**- పట్టణ అభివృద్ధి,ప్రజా సమస్యలపై చర్చ**



**కల్వకుర్తిరూరల్, జూన్15, (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలో 2వ సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సను బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్పర్సన్ శనవాజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ కల్వకుర్తి పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.సమావేశంలో పట్టణ అభివృద్ధి పనులు,ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన,పారిశుద్ధ్యం, డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు తదితర అంశాలపై చర్చించారు. కల్వకుర్తిపట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కౌన్సిల్ తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు.పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులను సక్రమంగా వినియోగించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కౌన్సిలర్లను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కౌన్సిల్ సభ్యులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన బిందును అభినందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జూన్ 15 (జనంసాక్షి):** భూటాన్‌లో ఇటీవల నిర్వహించిన అత్యాపత్యా క్రీడల్లో అంతర్జాతీయ పోటీలలో ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్‌పేట గ్రామానికి చెందిన నేనావత్ బిందు వారి తల్లిదండ్రులతో సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కలిశారు ఎమ్మెల్యే బిందు ను అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రం, జిల్లా ఖ్యాతిని మరింత పెంచిన బిందు కృషి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటిన బిందును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలను గౌరవించాలి

**- సీఎంకు సీనియర్ సిటిజన్ ఫోరం వినతి**



**గద్వాల నడిగడ్డ,జూన్ 15 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయం స్థల ఎంపిక విషయంలో గద్వాల ప్రజల ఆకాంక్షలు, మెజారిటీ న్యాయవాదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలని గద్వాల సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి సోమవారం పంపించిన వినతిపత్రంలో కోరారు.

ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా గద్వాల బార్ అసోసియేషన్ చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి తమ సంఘం అండగా నిలుస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

జిల్లా కోర్టు నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజలకు అందుబాటులో ఉండే, రవాణా సౌకర్యం కలిగిన, భద్రతతో కూడిన స్థలంలోనే నిర్మించాలనేదే ప్రజల ఆకాంక్ష అని,ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే వర్గం మినహా అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాలు కూడా ప్రజలకు అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు,

ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకొని గద్వాల పట్టణంలో ప్రస్తుతం జిల్లా కలెక్టరేట్ వద్ద మిగిలిన భూమిలో నుంచి జిల్లా కోర్టు సముదాయానికి స్థలాన్ని కేటాయించగలిగితే రెవెన్యూ, పోలీసు, న్యాయ వ్యవస్థలకు చెందిన మూడు ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉంటాయనీ,ఇది తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన "ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ జ్యుడీషియల్ కాంప్లెక్స్"గా నిలిచే అవకాశం ఉంటుందనీ ,ఈ సూచన తో పాటు గద్వాల చుట్టు పక్కల ఉన్న ఇతర ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని వినతిపత్రంలో తెలిపినట్లు మోహన్ రావు తెలిపారు.

# భక్తుల రద్దీతో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**- స్వామివారిని దర్శించుకున్న సీఐ**

**మల్దకల్ జూన్ 15(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచి భక్తుల రద్దీ పెరగడంతో దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లను చేశారు.ప్రతి అమావాస్య రోజు పెబ్బేరు గ్రామానికి చెందిన భాగవత భాగవతర్ ఆంజనేయులు, హార్మోనిస్టు కృష్ణయ్య,తబలిస్ట్ బండలయ్య ఆధ్వర్యంలో గజేంద్రమోక్షం హరికథ గానం వినిపించారు.ఈ కార్యక్రమాలు దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. దేవాలయానికి వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్, రాత్రి శివశివాని హై స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



**శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శాంతినగర్ సిఐ...**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అమావాస్య సందర్భంగా సోమవారం అలంపూర్ నియోజకవర్గ శాంతినగర్ సిఐ శంకర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, అర్చకులు రవిఆచారి స్వాధరంగా స్వాగతం పలికారు.దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు చేశారు. చింతలముని గుడి పక్కన ఉన్నవిష్ణు మూర్తులను దర్శించుకున్నారు. అనంతరం సీఐ శంకర్ దంపతులకు స్వామి వారి శేషవస్త్రం చిత్రపటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

**- బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్**



**వెల్దండ జూన్ 15 (జనంసాక్షి) :** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ లోని ఎర్రవాడిక సమీపంలోని రోడ్డు కిరువైపులా ఉపాధి హామీ సిబ్బంది మరియు కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యత, పర్యా వరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, నాయకులు కొమ్ము రవి, పకాడి అంజయ్య, పోలే శివ కుమార్, రంగయ్య, పకాడి జంగయ్య, వెంకటయ్య,పోలె జంగయ్య మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ



**మల్దకల్,జూన్ 15(జనంసాక్షి) :** నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంవిద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుజి. సురేష్ విద్యార్థులకు పుస్తకాలు,నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా జి.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా ఇసుక నిల్వలు గుర్తింపు



**పాపన్నపేట, జూన్ 15 (జనంసాక్షి) :** అనుమతిలేని ఇసుక కుప్పలను గుర్తించినట్లు తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం కుర్తివాడ గ్రామ శివారు మంజీరా నది నుండి తీసిన సుమారు 50 నుండి 60 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను రెవెన్యూ,పోలీస్ సిబ్బంది గుర్తించి సీజ్ చేశారు. కాగా ఇటీవల 13 రోజుల క్రితం ఇదే ప్రాంతంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సైతం ఠాణాకు తరలించిన విషయం జనంసాక్షి పాఠకులకు విధితమే.

## అక్రమ మైనింగ్, మట్టి రవాణాపై కఠిన చర్యలు

**- చేర్యాల ఎస్సై గూడ అపూర్వ రెడ్డి**



**చేర్యాల, జూన్ 15 (జనంసాక్షి) :** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లను చేర్యాల పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు మండలం కొలనుపాక గామనికి చెందిన ఓ రైతు పట్టా భూమి నుండి మట్టిని ముస్త్యాల గ్రామం నుండి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై అపూర్వ రెడ్డి నేతృత్వంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మట్టిని రవాణా చేస్తున్న ఐదు టిప్పర్లను గుర్తించి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ మైనింగ్, మట్టి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేటలో సంపర్క్ అభియాన్ నిర్వహించిన నామాజీ



నారాయణపేట, జూన్15 (జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలనకు 12 యేండ్ల పూర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతా నంద పురోహిత్ తండ్రి జనసంఘ్ సభ్యులు, రామభక్తులు యజ్ఞ నారాయణ పురోహిత్, ఎస్ఎస్ఎస్ సమాజ అధ్యక్షుడు దేవదత్ దగే పలువురు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ విక్సిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందుకుతీసుకెళు తున్నారని అన్నారు. దేశహితం కోసం దేశాన్ని విశ్వగురుగా నిలబెట్టేం దుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్య రఘుపాల్ మిడియా కన్వీనార్ కిరణ్ పాల్గొన్నారు.

# మా పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి : గ్రామపంచాయతీ కార్మికులు

- జీఓ నెం.60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు



వీపనగండ్ల, జూన్ 16(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్ ఒకరోజు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీఓ నెం. 51ను రద్దు చేయాలని, వేతనాలను పెంచాలని, జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు . కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యక్షుడు రాజబాబు, కార్యదర్శి కమట మహేష్‌తో పాటు రాముడు, గోవిందు, శివయ్య, గంగులు తదితర కార్మికులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ భద్రతపై లేదా?

- ప్రైవేట్ స్కూళ్ల తీరుపై మండిపడుతున్న సంఘాలు

గద్వాల, జూన్ 15 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బస్సులు రవాణా శాఖ నిబంధన లను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. స్కూల్ బస్సుల నిర్వహణపై తల్లిదండ్రుల సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు పాటించని పాఠశాలల యాజ మాన్యాలపై, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో విద్యాసంవత్సరం ప్రారంభమైన తొలిరోజే ఆర్టీఏ (RTA) అధికారులు జరిపిన తనిఖీల్లో వందలాది నిబంధనల ఉల్లంఘనలు బయట పడటం ఈ ఆందోళనలకు ప్రధాన కారణ నేపథ్యంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఫిట్‌నెస్, భద్రతా ప్రమా ణాలు, విద్యార్థుల రక్షణకు సంబంధించిన నిబంధనలను పూర్తిగా అమలుచేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా నడు స్తున్న బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. ప్రతి పాఠశాల బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, సీసీ కెమెరాలు, జీపీఎస్ వ్యవస్థలు, అర్హత కలిగిన డ్రైవర్లు అటెండర్లు ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్



కొత్తపల్లి జూన్ 15 (జనంసాక్షి): సోమవారం రోజు కొత్తపల్లి (భూనీడ్ ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లా డుతూ మీరందరూ రెగ్యులర్‌గా కళాశాలకు వచ్చి బ్రేక్ ఫాస్ట్ చేయగలరని, అలాగే విద్యార్థులు క్రమశిక్షణ అలవాటు చేసుకొని క్రమం తప్పకుండ కళాశాలకి రాగలరని, ప్రతిరోజు చదువుకొని గ్రామానికి, మండలానికి, జిల్లాస్థాయిలో ర్యాంకులు తీసుకోని రావాలని తెలియ జేశారు. అలాగే రాష్ట్రానికి మంచి పేరు తీసుకోని డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవాలని, విద్యను అభ్యసించడం వల్ల ప్రయోజనాలను సంబందించిన అంశాలను వివరించడం జరిగింది. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రాధాన్యత గురించి గ్రామ సర్పంచ్ పుష్ప శ్రీనివాస్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామస్తులు అధ్యాపకేతర సిబ్బంది నాగ రాజు, వెంకటేష్, రషీద్ కళాశాల అధ్యాపకులు అంజని బాయి, మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, భాస్కర్, తిరుపతయ్య, సంజీవ్, మల్లేష్, హేమలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

- తహసిల్దార్‌కు బీసీ జాగృతి సేన వినతి




జడ్చర్ల, జూన్15 (జనంసాక్షి): ప్రైవేట్ పాఠ శాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజు లు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని, వీటిని వెంటనే నియంత్రించాలని బీసీ జాగృతి సేన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జడ్చర్ల తహసిల్దార్ నర్సింగ్ రావుకు ఈ మేరకు వారు మెమోరాండం అంద జేశారు. ఈ సందర్భంగా బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. చాలా పాఠశాలలకు కనీస వసతులు కూడా లేవని, నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఫ్లోర్ లలో తరగతులను నిర్వహిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం నిరుపేద విద్యార్థులకు కల్పించాల్సిన 20 శాతం ఉచిత ప్రవేశాలను అమలు చేయడం లేదని, పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాం లు అమ్ముతూ అధిక ధరలకు విక్రయిస్తున్నా రని ఆరోపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యవేక్షించి, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన జిల్లా నాయకులు మావారం శ్రీనివాస్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండల కార్యదర్శు లు సురభి రఘు, చెన్నయ్య, రాజేష్ తదితరు లు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అందజేత

- మానవత్వం చాటుకున్న జనంసాక్షి పాత్రికేయుడు



మహమ్మదాబాద్, జూన్ 15 (జనంసాక్షి): నిజాయితీ, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా జనంసాక్షి రిపోర్టర్ మల్కయ్య వ్యవహరించారు. మండలం లోని నంచర్ల గ్రామానికి చెందిన కురువ మల్లేష్ దేశాయిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తన సెల్‌ఫోన్‌తో పాటు రూ.500 నగదు పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో బస్టాండ్ పరిసరాల్లో దొరికిన సెల్‌ఫోన్, నగదును జనంసాక్షి రిపోర్టర్ మల్కయ్య గుర్తించారు. వెంటనే బాధ్యతాయుతంగా వ్యవహరించి వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్ప గించారు. అనంతరం పోలీసులు బాధితుడి వివరాలను సేకరించి, సెల్‌ఫోన్ మరియు నగదును యజమానికి అందజేశారు. తనకు చెందిన, వస్తువులు తిరిగి లభించడంతో కురువ మల్లేష్ ఆనందం వ్యక్తంచేస్తూ, నిజాయితీతో వ్యవహరించిన పాత్రికేయుడు మల్కయ్యకు, అలాగే సహక రించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా, స్థానికులు మాట్లాడుతూ, నేటి సమాజంలో పరుల ఆస్తిని కాపాడి యజమానికి చేర్చడం గొప్పవిషయం అని, మల్కయ్య, చూపిన నిజాయితీ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. పోలీసులు కూడా బాధ్యతా యుతంగా స్పందించి పోయిన సెల్‌ఫోన్‌ను, కానిస్టేబుల్ నారాయణ చేతుల మీదుగా, బాధితుడికి అందజేయడం జరిగింది.

# ఎంపీడీవో శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేసిన సియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కేజీ భుట్టో



మాగనూర్ (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల జీవో ఆరు ప్రకారము 14 నుంచి 18 వేల వరకు వేతనాలు గ్రామపంచాయతీ కార్మికులకి చెల్లించాలని లేదా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని మాగనూరు మండలం ఎంపీడీవో శ్రీనివాస వారికి సియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచుతున్నానని ప్రకటించిన జీతాలు గ్రామ పంచాయతీ వర్కర్లకు అమలుచేయాలి లేదా జీవో నెంబర్ 60 ప్రకారం మూడు క్యాటగిరిలుగా గ్రామపంచాయతీలకు జీతాలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ అమలు చేయాలి అన్నారు. పెరుగుతున్న జనాభాకు అను గుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి పనిభారం గించాలి అన్నారు. మల్టీపర్పస్ జీవో 51 రద్దు చేయాలి అదేవిధంగా కరోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు క్షలు ఇవ్వాలి చనిపోయిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు గ్రాటివీటి ఇవ్వాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో సియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కేజీ భుట్టో, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కొండన్న, కార్యదర్శి ఆశప్ప, కార్యవర్గ సభ్యులు మొగులప్ప, బీమప్ప, మారెప్ప, బొల్ల హనుమంతు, భీమేష్ పాల్గొన్నారు.

# వనాలు.. పర్యావరణ పరిరక్షణకు వరాలు

- మొక్కలు నాటడం సామాజిక బాధ్యత
- జిల్లాలో వనమహోత్సవ లక్ష్యం 31.95 లక్షల మొక్కలు
- రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో నగర్ వన్ యోజన పార్కులో ఈనెల 18న వన మహోత్సవ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం
- జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలి
- ప్రతి శాఖ లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 15 (జనంసాక్షి):** వనాలు పర్యావరణ పరిరక్షణకు వరాలు అని మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకొని ఈనెల 18వ తారీఖు నుండి వన మహోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆస్తి పన్ను వసూలలో కలెక్టరేట్ కార్యాలయ నిర్వహణ కమిటీల ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల అధికారులతో వనమహోత్సవ కార్యక్రమం, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఆస్తి పన్ను వసూలు, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత సంబంధిత విషయాల పై అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులందరూ తమ భాగస్వామ్యం ద్వారా విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, పచ్చదనాన్ని పెంపొందించడానికి వన మహోత్సవం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఈనెల 18 నుండి వన మహోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వక్చువల్‌గా ప్రారంభిస్తున్న నేపథ్యంలో




మన జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. అటవీ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మున్సిపల్ శాఖ, వివిధ సంక్షేమ శాఖలు వ్యవసాయ, విద్యా, తదితర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 31.95 లక్షల మొక్కలను నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో నగర్ వన్ యోజన పార్కులో ఈనెల 18న వన మహోత్సవ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం

వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను మరింత పచ్చదనంతో నింపేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ శాఖల వారీగా రివ్యూ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆస్తి పన్ను వసూలలో భాగంగా కలెక్టరేట్ నిర్వహణ కమిటీల ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత డిఆర్ఓ ను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వివిధ విభాగాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని కార్యాలయాలు కలెక్టర్ ఆకస్మిక పర్యటనలలో అపరిశుభ్రంగా ఉన్న కార్యాలయాల అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 15(జనంసాక్షి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ (ప్రమాదకర ప్రదేశాలు) లో ఇకపై ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో ఏర్పాటుచేసిన రోడ్ సేఫ్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు రోడ్లకు సమీపములో ఉన్న స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. జంక్షన్ల దగ్గర సూచిక బోర్డులు హజార్డ్ మార్కర్లు ఏర్పాటు చేయాలని, కల్వర్టుల దగ్గర రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. కోసిగి సర్కిల్లో మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి 167 నాచారం అవుట్ స్టిక్కర్లు వేయాలన్నారు. మరికల్ సర్కిల్లో బ్లాక్‌స్పాట్స్ టాప్ 10 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని తెలిపారు. నారాయణపేట సర్కిల్ ఇతర రహదారి మున్సిపాలిటీ పరిధిలో 2025లో 13మరణం సంభవించిందని 18 మంది గాయపడ్డారని తెలిపారు. నారాయణపేట సత్యనారాయణ ఎక్స్ రోడ్లు గత 72 మరణాలు సంభవించాయని మక్తల్ మున్సిపాలిటీలో 2025లో 10 మరణాలు తొమ్మిది మంది గాయపడ్డారని తెలిపారు. దండు ఎక్స్ రోడ్ నల్లజానమ్మ గుడి వద్ద, మక్తల్ బస్టాండ్ చందాపూర్ లో బ్లాక్ స్పాట్ ఉన్నాయని భారీకేడ్లు సూచిక బోర్డులు జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరికల్ టౌన్ పెద్ద చింతకుంట జాతీయ రహదారి రంబుల్ ట్రిప్స్ విత్ స్టడీస్ యాక్సిడెంట్ ఏరియా డ్రైవ్ స్లో తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతినెల సమావేశాలు నిర్వహించి రోడ్ కమిటీ సూచనలు ఇవ్వాలన్నారు. హైవేలో మెడికల్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పని చేయాలన్నారు. అప్పంపల్లి దగ్గర న్యారో కల్వర్టులో ఉన్నాయని ప్రమాదం జరిగా అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు జాగ్రత్త ఉండాలని అన్నారు. నారాయణపేట బస్టాండ్ దగ్గర ఫ్రూట్ బండ్లు ఇబ్బంది కలుగుతుందని వాటిని తొలగించాలన్నారు. కోస్గి బస్టాండ్ దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సింగారం బోయిన్పల్లి దగ్గర ముళ్లపదలు తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ , డి.యం హెచ్.ఓ.జయచంద్ర మోహన్,ఆర్ అండ్ బి ఈ ఈ.వెంకట్రాములు,నేషనల్ హైవే డిప్యూటీ ఈ ఈ మహమ్మద్ సుభాన్ , రాజయ్య , అశోక్ ,ఎం సి శంకర్ ఆర్ . టి.ఓ.అధికారి మున్ని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

- మండల విద్యాధికారి వెన్ను శేఖర్

**పెద్ద శంకరంపేట, జూన్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి వి శేఖర్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట లోని మండల వనరుల కేంద్రంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మధ్యాహ్న భోజన కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని. పాఠశాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా పరిశ్రమ నిర్మాణ పనులు ఆపివేయాలి

- ప్రజావాణిలో సర్పంచ్ కృష్ణగౌడ్ ఆర్జీ



**చిన్నశంకరంపేట, జూన్15 (జనంసాక్షి):** మండల పరిధి చందాపూర్ శివారులోని సర్వే నెంబర్ 33లో గల ప్రభుత్వ భూమిలో పరిశ్రమ కోసం పనులు చేస్తున్నారని, సర్వే నిర్వహించిన తర్వాతనే పరిశ్రమ పనులు చేసుకోవాలని, చందాపూర్ సర్పంచ్ కృష్ణగౌడ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులో వివరాలు ఇలా ఉన్నాయి. చందాపూర్ శివారులోని సర్వే 33 ప్రభుత్వ భూమిలో పరిశ్రమ నిర్మాణం చేపడుతున్నట్లు, పరిశ్రమ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా 18ఫీట్ల లోతుగా గుంతలు తీసి నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో ఈ భూమిపై ఏడీ తో సర్వే నిర్వహించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఏడీ సర్వే నిర్వహించేంతవరకు పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రజావాణిలో తాసిల్దార్ మాలతికి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు.

# ప్రతి చిన్నారి పాఠశాలలో చేరాలి

- చేరికల పెంపుపై ప్రత్యేక దృష్టి
- డిఈఓ గోవింద రాజు



**నారాయణపేట, జూన్ 15(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనం దరి ఉమ్మడి బాధ్యత అని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు పేర్కొన్నారు.సోమవారం నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శివాజీనగర్,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమళ పురం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ను పంపిణీ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యాసామగ్రి సకాలంలో అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నమోదు వివరాలు, బోధన–అభ్యసన ప్రక్రియ, తరగతి గదుల నిర్వ హణ, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను జిల్లా విద్యాశాఖాధికారి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకా లు, యూనిఫాంలు, అల్పా హార,మధ్యాహ్న భోజన పథకాలు తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి పాఠశాల వయస్సు గల పిల్లల వివరాలను సేక రించాలని, ఇంకా పాఠశాలలో చేరని బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చేందుకు ప్రత్యేక కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల చేరికల పెంపు, నిలుపుదల విషయంలో ఉపాధ్యా యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమ ళపురంలో ఈ రోజు నమో దైన నూతన ప్రవేశాలను జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థుల చేరికల పెంపునకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఇదే ఉత్సాహంతో మరిన్ని ప్రవే శాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాం నాయక్,శంకర్, సురేందర్, ఏఎంఒ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున శ్రీనివాస్ పాల్గొ న్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత. విద్యార్థుల చేరిక పెంపు ద్వారా సమాన విద్యా అవకాశాలను ప్రతి చిన్నారికి అందిస్తామని అన్నారు.

## రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులు వెంటనే చేయాలి

- రైతులకు సాగునీరు అందించండి
- రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులపై బీఆర్ఎస్ ఆందోళన
- 2,500 ఎకరాల సాగుకు జీవనాడి





**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 15 (జనంసాక్షి):** రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వలో లెవల్ దెబ్బతిన్న ధోనికి తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం మెదక్ కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ ధోని కొట్టుకుపోయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధోని దెబ్బతిని సంవత్సరం గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ధోనికి తక్షణమే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ద్వారా తిమ్మానగర్, మక్తా భూపతిపూర్, గుట్టకిందిపల్లి, శివాయిపల్లి, మల్కాపూర్ తండా, వెంకటాపూర్, కొంటూర్ గ్రామాల రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కాల్వ ద్వారా మెదక్ పట్టణ పరిధిలోని గోసముద్రం, పిట్లంబేస్, బంగ్లా చెరువులు కూడా నిండుతాయని వివరించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ, మార్గం ఆంజనేయులు, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, ఆర్.కే. శ్రీనివాస్, బీమరి కిషోర్, బీఆర్ఎస్ నాయకులు ఇందాద్ , ఎలక్షన్ రెడ్డి, బాలయ్య,ఎగట్టయ్య, సిద్దిరాములు, చంద్రపాల్, యంబీపూర్, గంగయ్య, సత్య గౌడ్, రవి,శ్రీనివాస్ గౌడ్,మల్లేశం,మోహన్ నాయక్, శ్రీనివాస్, మేకల సాయిలు , చెన్న గౌడ్ , యామిరెడ్డి ,సాయ గౌడ్ , రాజేశ్వరరావు, సాప సాయిలు ,రామచంద్ర రెడ్డి , నరేందర్ రెడ్డి, శ్రీను నాయక్, శ్రీనివాస్, జగన్ గురుమూర్తి గౌడ్, బద్రి మల్లేశం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ ,పడాల శ్రీనివాస్ , ప్రభాకర్ ,స్వామి ,లక్ష్మణ్ ,వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ,5000 ఆర్థిక సహాయం



**నంగునూరు, జూన్ 15 (జనంసాక్షి):** నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల బాలవ్వ ఆదివారం రోజు రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏల లతకృష్ణ, ఉపసర్పంచ్ కలకుంట్ల యాదగిరి, లక్ష్మీనర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి భూపాల్, విష్ణు రెడ్డి,పిల్లి కృష్ణ, రెడ్డబోయిన సతీష్, మోత్కు లక్ష్మణ్, పిల్లి నారాయణ, చేర్యాల స్వామి, గోవింద్ భాస్కర్, నీల స్వామి,రంగధాం భాను, అమరేష్ తదితరుల పాల్గొన్నారు.

# తప్పు చేయకపోతే భయం ఎందుకు...?

- కలెక్టరేట్ ముందు ఎప్పుడూ లేని ఆంక్షలు కొత్తగా ఎందుకోసం
- జిల్లా అధికారుల అవినీతి బాగోతం బయటపెడతామంటే ఎందుకంత ఉలికిపాటు
- పోలీసుల అండతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు
- బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల వెంటే పోలీసుల పహారా దేనికోసం
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి బ్యూరో జూన్ 15 (జనంసాక్షి):** జిల్లా అధికారులు ఎలాంటి తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారని, ఎప్పుడు లేని విధంగా కలెక్టరేట్ ముందు పదుల సంఖ్యలో పోలీస్ బందోబస్తు దేనికోసం ఏర్పాటు చేశారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతి కుంభకోణంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వస్తున్న బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులను ఎక్కడికక్కడ కట్టడి చేయాలనుకోవడం అవివేకమే అన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు కలెక్టరేటుకు వస్తున్నారన్న ముందస్తు సమాచారంతో జిల్లా అధికారులు కలెక్టరేట్లో ఎప్పుడు లేనివిధంగా పోలీసుల పహారా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.

తాము ఎటు వెళ్తే అటు పోలీసులను వెంట తిప్పుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. తాము దేశద్రోహులమో లేక తీవ్రవాదులమో కాదని, జిల్లా అధికారుల అవినీతి బాగోతం బయటపెడతామంటే ఎందుకంత ఉలిక్కిపాటు అంటూ పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అవినీతితో చెలరేగిపోతామంటే చూస్తూ ఊరుకోమని, జిల్లా అధికారుల అవినీతి బాగోతంపై ఢిల్లీలో ఫిర్యాదు చేస్తామని, అదేవిధంగా మంగళవారం హైదరాబాదులో నిర్వహించే ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

వచ్చే సోమవారం లోపు డిఎస్ఓపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే వందల సంఖ్యలో రైతులను సమీకరించి కలెక్టరేటును ముట్టడించే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# తల్లిదండ్రులు దైవస్వ రూపులు : జడ్జి వింధ్యా నాయక్

**నారాయణపేట, జూన్15 (జనంసాక్షి):** తల్లిదండ్రులు దైవ స్వరూపాలనీ నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వారి పిల్లలు గౌరవించాలని, తల్లిదండ్రులు భగవత్ స్వరూపులని, వారిని సేవించుకోవడం మన అదృష్టమని తెలిపారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుం బ వ్యవస్థకు ప్రాముఖ్యత తగ్గిపోతుందని ఉమ్మడి కుటుంబానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, కానీ ఈ రోజుల్లో అందరూ ఉమ్మడి కుటుంబా నికి దూరమవుతున్నారని తెలిపారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, బాగో గులు, మెయింటెనెన్స్, మందులు, ఆహార అవసరా లను, ఇంట్లో ప్రశాంతత సరైన సపోర్ట్ ఇచ్చి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ రోజుల్లో మనుషులకు ఇవ్వా ల్సిన సమయాన్ని టీవీలు, ఫోన్లకు కేటాయిస్తూ వృద్ధుల ను వృద్ధాశ్రమాల్లో వదిలివే స్తున్నారని, వారు కూడా వృద్ధులు అవుతారని, కుటుంబ సభ్యులు కలిసి మెలిసి వృద్ధులకు సమయం కేటాయించి, వారి మనసును బాధపెట్టకుండా చూసుకోవా లని సూచించారు. ఆస్తులు రాయించుకున్న తర్వాత వృద్ధులను హింసించడం, నిరాదరణకు గురిచేయడం, రోడ్లపై వదిలివేయడం వంటి ఘటనలు జరిగితే, బాధిత వృద్ధులు కోర్టును ఆశ్రయించి కేసు




వేస్తే, తల్లిదండ్రుల సంరక్షణ,పోషణచట్టం-2007 ప్రకారం ఆ ఆస్తులు తిరిగి వృద్ధులకే దక్కుతాయి" అని స్పష్టం చేశారు. వృద్ధులకు ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలని, ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనో జ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్, సీనియర్ న్యాయవాది రఘువీర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం వారికి న్యాయ పరంగా లభించే చట్టాల గురించి వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు జాగ్రతి కమిటీ సభ్యులు కాలప్ప, కుర్మన్న, నారాయణపేట బార్ అసోసియేషన్ న్యాయ వాదులు, కోర్టు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు, వయోవృద్ధులు, మహిళలు, కక్షిదారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూరు, జూన్ 15, (జనంసాక్షి):** నంగునూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి ఉత్తరమ్మ అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అంత్య క్రియల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ క్రమంలో సోమవారం గ్రామ సర్పంచ్ రేకులపల్లి సంతోష్ రెడ్డి ద్వారా ఆ డబ్బులను పంపించారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి ,రేకులపల్లి ఉత్తరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి.. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి కవిత రాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు రంగు రాజు గౌడ్, నాయకులు రేకులపల్లి కోటీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.